క్లుప్తంగా

మార్కాపురం ఆర్టీసీ డిపో ఆదాయం రూ.55.79 లక్షలు

మార్కాపురం: మహాశివరాత్రి సందర్భంగా మార్కాపురం బస్ డిపోకు రూ.55,79,850 ఆదాయం లభించిందని డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి 11వ తేదీ వరకు 180 బస్సులతో 471 ట్రిప్పులు నడిపి 27,899 మంది ప్రయాణికులను శ్రీశైలానికి సురక్షితంగా తరలించామని వివరించారు. ఆర్టీసీని ఆదరిస్తున్న ప్రయాణికులకు డీఎం కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పేదల ఇళ్ల పట్టాల పంపిణీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూతతో పాటుగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇంటి పట్టాలను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ వి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

- ఎంపీపీ అమూల్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కామూరి అమూల్య

కొమరోలు: రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని రాజుపాలెం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని రాజుపాలెం ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమష్టి కృషితో వైద్యశాలలో రోగులను పరీక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అవసరమైన మందులను సరఫరా చేస్తుందని పేర్కొన్నారు. ఎంపీడీఓ నరసింహారావు, వైద్యాధికారి డాక్టర్ భాను పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాల అక్రమాలపై విచారణ చేపట్టండి

- స్పందనలో సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు

మార్కాపురం: స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మార్కాపురం పట్టణంలోని శివసాయి ఎయిడెడ్ పాఠశాలలో అక్రమాలపై విచారణ చేపట్టాలని ఎం.సాయిరామ్ అర్జీ ఇచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ కె శ్యాంసుందరరావు నిబంధనలకు విరుద్ధంగా ఎయిడెడ్ పాఠశాల నిర్వహిస్తున్నారని అర్జీలో పేర్కొన్నారు. తక్కువమంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఎక్కువమంది ఉన్నట్లుగా చూపుతూ ఉపాధ్యాయులను నియమించుకుంటున్నారని, దీంతోపాటు బదిలీలు కూడా చేశారని తెలిపారు. కొత్త ఉద్యోగాల కోసం పిల్లల సంఖ్యను తప్పుగా చూపుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అర్జీలో పేర్కొన్నారు. ఏబీఎం స్థలాల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని గతేడాది హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని మార్కాపురం బాప్టిస్టు ఫీల్డు అసోషియేషన్ ప్రెసిడెంట్ జె.దేవానంద్ ఆధ్వర్యంలో పాస్టర్ విజయభాస్కర్, అబ్రహాం, చిలక చక్రవర్తి, సామ్యేలు, పీటర్ తదితరులు సబ్‌కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు.

రైతులకు ఉపయోగపడేలా మార్కెట్ కమిటీ నిర్ణయాలు



మాట్లాడుతున్న చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, హాజరైన డైరెక్టర్లు

మార్కాపురం: మార్కాపురం రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని ఏఎంసీ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ అన్నారు. సోమవారం ఏఎంసీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో రైతులకు చేర్చాలని సిబ్బందిని ఆదేశించారు. ఏఎంసీ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నందున ఇద్దరు యార్డు అసిస్టెంట్లను నియమించాలని తీర్మానించారు. యార్డు పరిధిలో 2 చెక్‌పోస్టులను నిర్వహిస్తున్నామని, అక్కడ అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ మురళీ, యార్డు డైరెక్టర్లు పీఎల్‌పీ యాదవ్, రాజు, డాక్టర్ మగ్బుల్ బాషా, ఇ.శారద, ఆంజనేయులు, లక్ష్మీదేవి, రమాదేవి, యార్డు సెక్రటరీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రజల కోసం.. బాబు పొత్తుల కోసం..!

- వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
- దర్శి 3, 4 వార్డుల్లో మన ఊరు మన శివన్న కార్యక్రమం
- అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దర్శి: రాష్ట్రం బాగుండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే.. చంద్రబాబు పొత్తుల కోసం ఢిల్లీ వెళ్లి జాగారాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని 3, 4 వార్డుల్లో సోమవారం మన ఊరు మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. హాజరైన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందినీలకు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన వారిలో ఆనాడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఒకరైతే.. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని స్పష్టం చేశారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపాలని, పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు చదవాలని అమ్మఒడి ద్వారా వారిని ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దారన్నారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం చదువులు ప్రవేశపెడితే.. వాటిని కూడా అడ్డుకునేందుకు చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. తన మనవడు మాత్రమే ఇంగ్లిషు మీడియం చదవాలనేది చంద్రబాబు ఉద్దేశం అయితే.. తన పిల్లలతో పాటు పేదల పిల్లలు కూడా మంచి చదువులు చదవాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి పేదల సొమ్ము దోచుకుతింటే.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి నేరుగా ఇంటికే పథకాలు అందిస్తున్నారని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చి 100 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తానన్న చంద్రబాబు.. ఆ దిశగా అడుగులు కూడా వేయలేదన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై ఉన్న గౌరవంతో 200 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి అంబేడ్కర్ ఆశయ సాధనలో పయనిస్తున్న గొప్ప వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు ఉన్నత స్థితికి రావాలని నవరత్నాలు ప్రవేశపెట్టారని చెప్పారు. మళ్లీ పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు ప్రతి పేదవాడు మద్దతు తెలపాలని కోరారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ పేదలపై ప్రేమతో 30 లక్షలకుపైగా ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత దేశంలో ఒక్క జగన్‌దే అన్నారు. చంద్రబాబుకు పేదలంటే ఇష్టంలేదని చెప్పారు. సీఎం జగనే పేదలకు పెద్ద పీట వేశారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిముటి దేవప్రసాద్, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మాజీ ఉపసర్పంచ్ కొడవటి జాన్, వ్యవసాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, గర్నెపూడి సామ్యేల్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గర్నెపూడి స్టీవెన్, వైఎస్సార్ సీపీ సంయుక్త కార్యదర్శి సుశీలా ప్రతాప్, ఇత్తడి జయరావు, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నపూస బాపిరెడ్డి, అంబటి వీరారెడ్డి, ఎదురు నారాయణరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంజి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, ముప్పూరి బ్రహ్మయ్య, శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనను అందించిన సీఎం



త్రిపురాంతకం మండలం గణపవరంలో మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

- వైఎస్సార్ సీపీ వైపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రజలకు సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలం గణపవరంలో 'మన ఊరు మన చంద్రశేఖరన్న' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అద్భుతమైన పాలన అందించి గ్రామంలోనే ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పారదర్శకంగా పాలన అందించి ప్రజల అభివృద్ధిని కాంక్షించిన జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పూలు జల్లి, మహిళలు హారతులిచ్చి గడపగడపలో స్వాగతం పలికారు. గ్రామంలోని రోడ్లను మన ప్రభుత్వంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్, పార్టీ కన్వీనర్ ఎస్ పోలిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, మహిళ కార్యదర్శి సరళ, వైఎస్సార్ సీపీ నాయకులు పి వెంకయ్య, వెంకటరెడ్డి, శరభారెడ్డి, నరసింహారెడ్డి, ఎస్ సుబ్బారావు, రంగబాబు, వెంగళరెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్కాపురం పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద మార్కాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే అన్నా ప్రసంగిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్లు, జేసీఎస్ కన్వీనర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక రాజీవ్ గెస్ట్ హౌస్‌లో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. ముందుగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా వైఎస్సార్ విగ్రహం వద్దకు వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీ దొనకొండ మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు

దొనకొండ: మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభకు దొనకొండ మండలం నుంచి తరలివెళ్లిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పార్టీ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, కర్నాటి ఆంజనేయరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దొనకొండలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కలనెరవేరిన వేళ

- రెగ్యులర్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- ప్రభుత్వానికి రుణపడి ఉంటాం
- సంతోషం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు



రెగ్యులర్ ఉద్యోగులుగా నియామక పత్రాలు అందుకుంటున్న టెక్నీషియన్ రామిరెడ్డి

పుల్లలచెరువు: రాష్ట్రంలోని ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అందులో భాగంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ రాజ్యలక్ష్మి ఆరోగ్య శాఖ ఉద్యోగులకు రెగ్యులర్ అయినట్లుగా నియామక పత్రాలు అందజేశారు. జిల్లాలోని ఆరోగ్య శాఖలో 2001 నుంచి వివిధ హోదాల్లో పనిచేస్తున్న 121 మందికి రెగ్యులర్ నియామక పత్రాలు అందజేశారు. దీంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కల నెరవేరిందని అంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయంతో మా జీవితాల్లో వెలుగులు నింపారని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలకు మా సమస్యలు విన్నవించినా ఏ ప్రభుత్వాలూ పట్టించుకోవద్దని తెలిపారు. నేడు జిల్లాలో ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎందరో జీవితాల్లో వెలుగులు నింపి వారి ఉన్నతికి బాటలు వేసిన ప్రభుత్వానికి ఉద్యోగులు, వారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీల భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

కొనకనమిట్ల: ఎస్సీలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఎవరైనా అసైన్డ్ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆయన చినారికట్లలో అన్యాక్రాంతమైన ఎస్సీల భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చినారికట్ల గ్రామానికి చెందిన వనం బాలరంగయ్య కుమారుడు రోశయ్యకు సర్వే నంబర్ 79–3లో 5 ఎకరాల భూమి ఉంది. దానిని అదే గ్రామానికి చెందిన యు.దశరథరామయ్య ఆక్రమించినట్లు ఎస్సీ కమిషన్‌కు రోశయ్య ఫిర్యాదు చేశారు. ఆ మేరకు వివాదంలో ఉన్న భూమిని పరిశీలించా' అని తెలిపారు. గతంలోనే ఈ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ వివరించారు. ఎలాంటి వివక్షకు తావులేకుండా ఎస్సీలకు చెందిన భూములను అర్హులకు కేటాయించి ఆన్‌లైన్ చేయాలని రెవెన్యూ అధికారులకు ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆదేశాలిచ్చారు. ఎస్సీల భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఫిర్యాదును పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని ఆర్డీఓ జాన్ ఇర్విన్ తెలిపారు. చైర్మన్ వెంట దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్, కొనకనమిట్ల ఎస్సై మాధవరావు, తహసీల్దార్ షాజిదా, ఎస్సీ సెల్ నాయకులు ఉన్నారు.

ఎస్‌బీఐ ఎదుట సీపీఎం ధర్నా

మార్కాపురం: మార్కాపురం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఎస్‌బీఐ అధికారులు సుప్రీం కోర్టుకు అందజేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిని చట్టబద్ధం చేసే పనికి శ్రీకారం చుట్టిందని, కార్పొరేట్ల అవినీతి సొమ్మును ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సేకరించే విధానాన్ని అమలు చేసిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ యాజమాన్యం పాటించి నిధుల వివరాలు వెల్లడించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రఫీ, రూబెన్, రాజు, కొండయ్య, నగేష్, ఏనుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి



సంక్షేమ లబ్ధి కరపత్రాలు అందజేస్తున్న అన్నా కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: నిరుపేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య కోరారు. సోమవారం సాయంత్రం పొదిలి నగర పంచాయతీలోని 17వ వార్డు రాజు హాస్పిటల్ రోడు, ఇస్లాంపేటలో పట్టణ పార్టీ అధ్యక్షురాలు ఎస్‌కే నూర్జహాన్ భేగం, మాజీ కోఆప్షన్ మెంబర్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి కరపత్రం అందజేశారు. మరింత అభివృద్ధి జరగాలంటే వైఎస్సార్ సీపీని ఆదరించాలని, జగనన్న ముఖ్యమంత్రి అయ్యేలా దీవించాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసులు, యక్కలి శేషగిరిరావు, నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్, కోగర వెంకటరావు, చోట ఖాసిం, మాబాషా, మల్లాపురం నరసింహులు, పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్, ఫిరోజ్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, గుంటూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో పేదలందరికీ ఇళ్లు



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందిస్తున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్ హర్షిత



లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందిస్తున్న కౌన్సిలర్ ప్రసాద్

మార్కాపురం: జగనన్న ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ పార్టీలతో సంబంధం లేకుండా పక్కా గృహాలు మంజూరు చేయడంతోపాటు వాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కూడా అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలో 250 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డుల్లో అర్హులందరికీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందిస్తున్నామని 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీ మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. కాగా 13వ వార్డు సచివాలయ పరిధిలో కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్, 23వ వార్డు ఇన్‌చార్జి పోలిరెడ్డి, 22వ వార్డు ఇన్‌చార్జి కేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి గాయాలు

దర్శి: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాజంపల్లి పెట్రోలు బంకు సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు, ఓ యువకుడు రోడ్డుపై తీవ్రగాయాలతో పడి ఉండటాన్ని అటు వైపుగా వెళ్తున్న మోటారు సైక్లిస్టులు గమనించారు. వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఈఎంటీ గౌస్‌బాషా, పైలెట్ చెన్నారావు క్షతగాత్రుడికి 108లో ప్రథమ చికిత్స చేసి దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు, చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. ఈ యువకుడు తనది సీఎస్ పురం అని చెప్పి స్పృహ కోల్పోయినట్లు తెలిపారు.

సిద్ధం సభ విజయవంతానికి కృతజ్ఞతలు

యర్రగొండపాలెం: బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగిన సిద్ధం సభను విజయవంతం చేసేందుకు తరలిన నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, అభిమానులకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగనన్న ఇచ్చిన స్ఫూర్తితో ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, తిరిగి ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం రూరల్: మండలంలోని మిట్టమీదిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో 2024–25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు https://cse.ap.gov.in (or) www.apms.ap.gov.in దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓసీ, బీసీలు రూ.150, ఎస్సీ, ఎస్టీలు రూ.75 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. ఏప్రిల్ 21న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా అడ్మిషన్ ఇస్తామని స్పష్టం చేశారు.

ఈవీఎంలపై అవగాహన

యర్రగొండపాలెం: జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం యంత్రాలను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖాధికారి, పోలింగ్ 5వ సెక్టార్ అధికారి ఆదిరెడ్డి కోరారు. మండలంలోని గోళ్లవిడిపి, వై.కొత్తపల్లి, అయ్యంభొట్లపల్లి, యర్రగొండపాలెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఓటర్లకు ఆయన ఈవీఎం యంత్రాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నచ్చిన గుర్తుపై ఓటు వేసిన తరువాత ఆ ఓటు సద్వినియోగం అయిందో లేదో అనే విషయంపై వెంటనే ఈవీఎం యంత్రం ద్వారా తెలుసుకోవచ్చని, ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ షరీఫ్, వీఆర్వో రాంబాబు పాల్గొన్నారు.

కోతుల బెడదకు త్వరలోనే పరిష్కారం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ కిరణ్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం అమరజీవి పొట్టి శ్రీరాములు హాల్లో చైర్మన్ చిర్లంచిర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ బుశెట్టి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ.. పట్టణంలో వీధి కుక్కలు, కోతులు, ఆవుల సంచారాన్ని నియంత్రించడంతోపాటు ఫాగింగ్ చేయించాలని ప్రస్తావించగా కమిషనర్, అధికారులు బదులిచ్చారు. దూపాడు ఎస్ఎస్ ట్యాంకులో సాగర్ జలాలు 40 రోజులకు సరిపడా ఉన్నాయని, తాగునీటిని ప్రజలు జాగ్రత్తగా వినియోగించుకునేలా చూడాలని డీఈ సుబానీ కౌన్సిలర్లను కోరారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసన్, ఆర్ఓ రంగారావు పాల్గొన్నారు.

వైభవంగా పూర్ణాహుతి



వైభవంగా పూర్ణాహుతి కార్యక్రమం

త్రిపురాంతకం: మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా త్రిపురాంతకంలోని శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. రుద్రహోమం, బలిహరణ, పూర్ణాహుతి, వసంతోత్సవం, నాగవల్లి ప్రత్యేక పూజలు వేదపండితుల ఆధ్వర్యంలో చేశారు. అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి, ప్రసాదశర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఐవీ సుబ్బారావు ఉత్సవాలను పర్యవేక్షించారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు, భక్తజనులు ఈప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పాస్టర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ

తాళ్లూరు (ముండ్లమూరు): మండల పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గుర్తింపు కార్డులను ఏఎస్ఐ మోహనరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని రమణాలవారిపాలెం గ్రామంలో బేతేలు ప్రార్థనా మందిరంలో మండల పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇడమకంటి రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు యోహాను, ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, కోశాధికారి సాల్మన్, దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు డేవిడ్‌హార్సన్, నాయకులు ఏసుదాస్, ఏసుబాబు, అనిల్, పాస్టర్లు పాల్గొన్నారు.